APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 60 గుంటూరు, సోమవారం 10- 11 - 2025 పేజిలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో



- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## ఎలుకల దాడి ఘటనపై మంత్రి సీరియస్



అమరావతి, నవంబర్ 09: ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులను ఎలుక కరిచిన ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ సీరియస్ అయ్యారు. ఈ ఘటనకు బాధ్యులైన హాస్టల్ వార్డెన్, నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ప్రైవేట్ ఏజెన్సీ (పెస్ట్ అండ్ రోడెంట్ కంట్రోల్ సర్వీసెస్)కి నోటీసులు జారీ చేయాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ రఘునందన్‌ను ఆదేశించారు. మరోమారు ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డీఎంఈకి మంత్రి సూచించారు. అలాగే ఈ ఘటనపై హాస్టల్ వార్డెన్‌ను వివరణ కోరుతూ మెమో జారీ చేయాలని కళాశాల ప్రిన్సిపల్‌ను మంత్రి ఆదేశించారు. ఇక హాస్టల్‌లోని పరిస్థితులను పరిశీలన చేయాలంటూ ఇప్పటికే అధికారులను డీఎంఈ రఘునందన్ ఆదేశించారు.

ఏం జరిగిందంటే.. ?ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని మెడికల్ కాలేజీ హాస్టల్‌లో నిద్రిస్తున్న ఆరుగురు విద్యార్థులను ఎలుక కరిచింది. ఈ ఘటనతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అనంతరం వారు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకున్నారు. ఈ ఘటన

2 లో

# చంద్రబాబు క్యాబినెట్ భేటీ.



**అమరావతి, నవంబర్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** నేడు ఉదయం 11 గంటలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న %జ××% సమ్మిట్ ప్రధాన అంశంగా చర్చకు రానుంది. ఈ సమ్మిట్ రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, పెట్టుబడుల ఆకర్షణకు కీలకమైన అవకాశంగా భావిస్తున్నారు. దీనితో పాటు, రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించిన ఇతర అంశాలపైనా చర్చ జరిగే అవకాశం ఉంది.

అమరావతి రాజధాని నగరంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.7,500 కోట్ల రుణం తీసుకునే ప్రతిపాదన క్యాబినెట్ సమావేశంలో కీలక చర్చాంశం కానుంది. ఈ రుణ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉందని సమాచారం. అమరావతిని అత్యాధునిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు ఈ నిధులు కీలకంగా ఉపయోగపడనున్నాయి. ఈ ప్రతిపాదన ఆమోదం పొందితే, రాజధాని అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. మొంథా తుఫాను రాష్ట్రంపై చూపిన ప్రభావం, దాని వల్ల జరిగిన పంట నష్టాల అంచనా కూడా సమావేశంలో చర్చకు రానుంది. తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో, వారికి అందించాల్సిన పరిహారంపై క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. పంట నష్టాల గురించి వివరణాత్మక నివేదికను అధికారులు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రైతులకు త్వరితగతిన పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఈ క్యాబినెట్ సమావేశం రాష్ట్ర ఆర్థిక, వ్యవసాయ, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. %జ××% సమ్మిట్ ద్వారా పెట్టుబడుల ఆకర్షణ, అమరావతి అభివృద్ధి, రైతులకు సహాయం వంటి అంశాలు రాష్ట్ర పురోగతికి దోహదపడనున్నాయి. ఈ సమావేశం నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తును ప్రభావితం చేసే అవకాశం ఉంది. సమావేశం తర్వాత ప్రభుత్వం తీసుకునే చర్యలపై అందరి దృష్టి నెలకొంది.

## ఏపీలో వైసీపీకి ఛాన్స్ ఇవ్వడంతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయని ఆరోపణ



**నవంబర్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** బీహార్ రాష్ట్ర అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే, అక్కడ మరోసారి ఎన్డీయే ప్రభుత్వానికే పట్టం కట్టాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఆ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండే 'డబుల్ ఇంజిన్ సర్కార్'తోనే ఇది సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ ప్రచారానికి చివరి రోజైన ఆదివారం నాడు ఆయన పాట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రస్తుతం బీహార్ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని, ఇలాంటి కీలక సమయంలో ప్రభుత్వ మార్పు జరిగితే మొత్తం ప్రక్రియ గాడి తప్పుతుందని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ తప్పిదాన్ని ఆయన ఉదాహరణగా చూపించారు. "మా రాష్ట్రంలో 'ఒక్క ఛాన్స్ ఇవ్వండి' అంటూ వైసీపీ అధికారంలోకి వచ్చింది. వారు పాలన చేపట్టిన తర్వాత అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. పెట్టుబడులు ఆగిపోయాయి. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని బీహార్ ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి" అని లోకేశ్ హితవు పలికారు.బీహార్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చాలా అవసరం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కలిసి పనిచేస్తేనే బీహార్ కలలు సాకారమవుతాయి. ప్రస్తుతం అభివృద్ధి అనే విమానం రన్‌వేపై టేకాఫ్ కోసం సిద్ధంగా ఉంది. ఇది ఆగిపోవాల్సిన సమయం కాదు. అందుకే, మా కూటమికి ఐదోసారి అధికారం ఇవ్వండి. మేమంతా కలిసి రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి కాకముందు బీహార్‌లో 'జంగిల్ రాజ్' నడిచిందని లోకేశ్ గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చిన తర్వాతే రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. "నేను పాట్నాలోని పారిశ్రామికవేత్తలతో మాట్లాడాను. ఇక్కడి ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి పనులపై వారు ఎంతో సంతోషంగా ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌కు అత్యధిక నిధులు

2 లో

## కుంకీ ఏనుగుల ఆపరేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్..



**చిత్తూరు: నవంబర్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** పలమనేరు ముసలిమడుగు వద్ద కుంకీ ఏనుగుల ఆపరేషన్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గజరాజుల విన్యాసాలను పవన్ కల్యాణ్, అధికారులు తిలకించారు. ఏనుగులు కృష్ణా, అభిమన్యులకు పవన్ స్వయంగా ఆహారాన్ని అందించారు. కాగా, ముసలిమడుగులో 20 ఎకరాల్లో ఈ కుంకీ ఏనుగుల కేంద్రం ఏర్పాటు చేశారు. నాలుగు కుంకీ ఏనుగులను కర్ణాటక రాష్ట్రం నుంచి తెచ్చిన సంగతి తెలిసిందే. అటవీ ఏనుగులు జనావాసాలు, పంటపొలాల్లో పడి నాశనం చేయకుండా ఈ కుంకీ ఏనుగులు అడ్డుకుంటాయి. దీని కోసమే ప్రత్యేకంగా వాటిని ఆ రాష్ట్రం నుంచి తీసుకొచ్చారు.

ఈ కార్యక్రమం అనంతరం అటవీ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో హనుమాన్ అనే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు ఉపముఖ్యమంత్రి పవన్. హనుమాన్ అనే కార్యక్రమంలో 11 అంశాలను పొందుపరిచారు అటవీ శాఖ అధికారులు. హనుమాన్ అంటే హీలింగ్ అండ్ నర్చరింగ్ యూనిట్స్ ఫర్ మానిటరింగ్ ఎయిడ్ అండ్ వైల్డ్ లైఫ్ అని అర్థం. నిర్దేశిత సమయంలో హనుమాన్ లక్ష్యాలను చేరుకునే ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా అటవీ శాఖకు పవన్ ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 18, 19 తేదీల్లో హనుమాన్‌పై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆజ్ఞాపించారు. అటవీ, పర్యాటకం, వ్యవసాయం, ఉద్యానవన శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొనాలని హుకుం జారీ చేశారు.

## ఏపీలో ఇల్లు లేని వారికి అద్భుత అవకాశం.

**అమరావతి, నవంబర్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** రాష్ట్రంలోని పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇళ్లు మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పథకం కోసం దరఖాస్తు గడువు తాజాగా ముగియగా.. అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా ఏపీ ప్రభుత్వం గడువును పొడిగించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కోసం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే అర్హత, ఆసక్తి కలిగిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరణ చేపట్టారు. నవంబర్ 5వ తేదీతో ఈ దరఖాస్తు గడువు ముగిసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం కోరటంతో కేంద్రం ఈ గడువును నవంబర్ నెలాఖరు వరకూ పొడిగించింది. దీంతో ఆసక్తి, అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవడానికి మరో మూడు వారాలు సమయం ఉంది. దీని వలన మరింత మందికి మేలు కలుగుతుందని అధికారులు చెప్తున్నారు.

దరఖాస్తు చేసే విధానం..

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కోసం దరఖాస్తు చేయాలనుకునే వారు సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను సంప్రదించాలి. ఇంజనీర్ అసిస్టెంట్ సాయంతో అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు

2 లో

## ఆరోగ్య రంగంలో ఏపీని ప్రపంచానికి రోల్ మోడల్‌గా నిలుపుతామని చంద్రబాబు ధీమా




**నవంబర్ 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** గుంటూరు జిల్లా పెదకాకాని వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'శంకర ఐ సూపర్ స్పెషాలిటీ కేంద్రాన్ని' ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవాళికి, ముఖ్యంగా పేదలకు శంకర ఐ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అద్భుతమని, అమోఘమని ప్రశంసించారు. అవసరమైన వారికి దృష్టిని ప్రసాదిస్తూ ఆ సంస్థ చేస్తున్న కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. స్వామీజీ సమక్షంలో ఈ సూపర్ స్పెషాలిటీ కేంద్రాన్ని ప్రారంభించటం తన అదృష్టంగా భావిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు తమిళనాడులో స్థాపించిన కంచి పీఠం.. ధర్మం, జ్ఞానం, సేవ అనే మూడు మూల సిద్ధాంతాలపై పనిచేస్తోందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆనాటి నుంచి నేటి వరకు హిందూ ధర్మ పరిరక్షణకు కంచి పీఠం ఎంతో కృషి చేస్తోందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించిన విషయాన్ని ప్రస్తావించారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మే కంచి పీఠం, దేశవ్యాప్తంగా కంటి ఆసుపత్రులు స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని అన్నారు.శంకర ఐ ఫౌండేషన్ సాధించిన విజయాలను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఐదు దశాబ్దాల ప్రస్థానంలో దేశంలోని 10 రాష్ట్రాల్లో 14 కంటి ఆసుపత్రులను నిర్మించి, విజయవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 30 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు, 70 లక్షల మంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం సాధారణ విషయం కాదన్నారు. ఈ ఆసుపత్రుల్లో రోజుకు సగటున 750 ఉచిత కంటి ఆపరేషన్లు జరుగుతు న్నాయని తెలిసి తాను ఆశ్చర్యపోయానని, ఇది మరే ఇతర సంస్థకు సాధ్యం కాని ప్రజా సేవ అని కొనియాడారు. కేవలం భారతదేశంలోనే కాకుండా నేపాల్, కాంబోడియా, నైజీరియా వంటి దేశాల్లోనూ సేవలందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. 'గిఫ్ట్ ఆఫ్ విజన్' అనే గ్రామీణ సేవా ప్రాజెక్ట్ కింద 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. నూతనంగా ప్రారంభించిన ఈ సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ బ్లాక్‌తో మన రాష్ట్రంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, దీని ద్వారా ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా 'రెయిన్‌బో ప్రోగ్రామ్' ద్వారా చిన్నారుల కంటి ఆరోగ్యంపై దృష్టి సారించడాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భం గా తమ ప్రభుత్వ

2 లో

## ఏపీలో వైసీపీకి ఛాన్స్ ఇవ్వడంతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయని ఆరోపణ

కేటాయించారు. ఆ తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. రెండు రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉండటం వల్లే ఇది సాధ్యమైంది" అని ఆయన వివరించారు. ప్రధానంగా మూడు కారణాల వల్ల బీహార్‌లో ఎన్డీయే గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు. నాయకత్వ పనితీరు, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం, ప్రభుత్వాల కొనసాగింపు అనేవి రాష్ట్ర పురోగతికి కీలకమన్నారు. 'వికసిత భారత్' లక్ష్యాలను చేరుకోవడంలో బీహార్ పాత్ర చాలా ముఖ్యమైనదని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం యువత ఎన్డీయే విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో భాగంగా లోకేశ్ బీహార్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతోనూ సమావేశమయ్యారు. రాష్ట్రాలు బలపడినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, సరైన సమయంలో దేశ ప్రజలు సరైన నాయకుడిని ప్రధానిగా ఎన్నుకున్నారని, ఫలితంగా గత దశాబ్ద కాలంలో భారత్ అపూర్వమైన అభివృద్ధిని సాధించిందని ఆయన పేర్కొన్నారు.

## ఎలుకల దాడి ఘటనపై మంత్రి సీరియస్

శనివారం జరిగింది. అయితే కళాశాలకు సంబంధించిన నూతన భవనాల నిర్మాణ పనులు జరగుతున్నాయి. ఈ క్రమంలో అక్కడున్న పొదలు, చెట్లను తొలగించారు. వాటిలో నివసించే ఎలుకలు, ఇతర కీటకాలు సమీపంలోని ఆసుపత్రి భవనాల్లోకి వస్తున్నాయి.

దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. రాత్రి నిద్రలో ఉన్నప్పుడు ఎలుకలు.. తమను కరుస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. కొంత కాలం నుంచి ఈ సమస్య తీవ్రంగా ఉందని చెబుతున్నారు.ఆ క్రమంలో తమకు రక్షణ కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు విద్యార్థులను ఎలుక కరిచిన విషయం మీడియాలో వైరల్ అయింది. దాంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య రంగంలో ఏపీని ప్రపంచానికి రోల్ మోడల్‌గా నిలుపుతామని చంద్రబాబు ధీమా

లక్ష్యాలను కూడా చంద్రబాబు వివరిం చారు. 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' నిర్మాణంలో భాగంగా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ' అనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. అనారోగ్యమే నిజమైన పేదరికం అని, అందుకే ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రజారోగ్య సంరక్షణకు వినూత్న కార్యాచరణ అమలు చేస్తున్నామని, త్వరలోనే యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకురానున్నామని ప్రకటించారు. ప్రముఖ టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలను త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడటానికి శంకర ఐ హాస్పిటల్స్ వంటి సంస్థల సేవలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని అన్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, పేదలకు సేవ చేసే సంస్థలకు తమ సహకారం సంపూర్ణంగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో శంకర ఐ ఆస్పత్రి నిర్వహించే స్వర్ణోత్సవాల్లో తాను కూడా పాల్గొంటానని ఆయన ఆకాంక్షించారు.

## ఏపీలో ఇల్లు లేని వారికి అద్భుత అవకాశం.

చేసుకునే వీలుంది. ఇక దరఖాస్తు చేసుకోవటానికి ముందు వారికి సొంత స్థలం, దానికి సంబంధించిన పట్టా ఉండాలి. అలాగే నివాస స్థలంలో లబ్ధిదారు ఫొటో తప్పనిసరి. పేరు, ఆధార్ కార్డు నంబర్, మొబైల్ నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్, గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు వంటి వివరాలు అందించాల్సి ఉంటుంది. సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను సంప్రదించి.. వారి సాయంతో ఈ ప్రక్రియను పూర్తి చేసి దరఖాస్తు చేసుకోవచ్చు.

మరోవైపు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు నిర్మించుకునేవారికి ప్రభుత్వాలు కూడా ఆర్థికంగా అండగా నిలుస్తాయి. పట్టణాలు, మున్సిపాలిటీలలో ఉన్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ. 2.89 లక్షలవరకు అందిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 1.59 లక్షలు వరకూ ఇస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల వారికి అందించే ఆర్థిక సాయం తక్కువగా ఉండటంతో మరింత సాయం అందించాలని కోరుతున్నారు. మరోవైపు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గడువు పొడిగించటంతో అర్హత, ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పథకాన్ని ఉపయోగించుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచిస్తున్నారు. దరఖాస్తులను గృహ నిర్మాణ సంస్థ, సచివాలయాలలో అందించవచ్చని తెలిపారు.

## విజయనగరంలో మైనారిటీ వెల్ఫేర్ డేకు ఏర్పాట్లు పూర్తి



విజయనగరంలో సోమవారం మైనారిటీ వెల్ఫేర్ డే, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ఈ వేడుకలు జరుగనున్నాయని ఆదివారం చెప్పారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులను సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యే ప్రవీణ్ ఐదు కోట్ల రూపాయల బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం నుండి మన్నేసుల్తాన్ పాలెం వరకు 5 కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఈ గ్రామాల మధ్య రోడ్డు లేకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న ప్రజలు.ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సాకారం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక ప్రకారం కృషి చేస్తామన్న ఎమ్మెల్యే. అనంతరం స్థానిక నాయకులతో 60 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని,అంతర్గత సిసి రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుంజా గంగారావు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చలో తాడేపల్లి లిడ్ క్యాప్స్ కు సంబంధించిన భూములను కబ్జాదారుల నుండి కాపాడుకుందాం... ఏపీ చర్మకారుల సేవా సంఘం.

**క్రోసూరు...** ఏపీ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్ల రాజారావు గారి పిలుపుమేరకు రాష్ట్రంలో లిడ్ క్యాప్స్ కు సంబంధించిన భూములను కబ్జాదారుల నుండి కాపాడుకుందాం అని ఏపీ చర్మకారుల సేవా సంఘం ఉపాధ్యక్షురాలు నన్నెపాగ ప్రశాంతి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ గార్లపాటి దాసు అన్నారు. ఆదివారం చిలక భాస్కరరావు ఇంటిలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వం చర్మ కళాకారులను ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారికి లిడ్ క్యాప్ ను ఏర్పాటుచేసి 500 మందిని ఉద్యోగస్తులను నియమించి పలు జిల్లాలలో కార్యాలయమును ఏర్పాటు చేసినారు. లిడ్ క్యాప్ %ఎబ% భూములు ఏర్పాటు చేసి అందులో లెదర్ ఇండస్ట్రియల్ పార్కులు నిర్మాణం చేసి చర్మ కళాకారులకు ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి అందులో కొంతమందికి ట్రైనింగ్ కూడా ఇచ్చినారు.లిడ్ క్యాప్స్ లో ఉద్యోగస్తులు లేక ఉన్న అధికారులు పట్టించుకోకపోవడంతో కొన్ని జిల్లాలలో ఆ భూములలో ప్రైవేటు వ్యక్తులు గ్రావెల్స్ అమ్ముకుంటున్నారు. కొన్ని జిల్లాలలో భూ కబ్జా దారులు లిడ్ క్యాప్ భూములను కబ్జా చేస్తున్నారు.లిడ్ క్యాప్స్ అధికారులు. ఇప్పుడు ఏకంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో సర్వేనెంబర్ 173 లో య 1.18 సెంట్లు భూమిని ఆటోనగర్ ప్లాట్ 1 %స్త్రు% అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో చర్మ కళాకారులకు ట్రైనింగ్ సెంటర్ ని ఏర్పాటు చేయడమే కాకుండా వారు తయారుచేసిన చెప్పులు బూట్లు బెల్ట్ లు అమ్మకాలు చేయటానికి ఆ స్థలములోనే



పెద్ద షాపు ఏర్పాటుచేసి అమ్మకాలు జరుపుతున్నారు. కబ్జాదారులు ఆ స్థలమును కాజేయటానికి గత పది రోజుల క్రితం షాపును కూల్చివేసినారు ప్రభుత్వ పాలకులు అధికారులు షాపును కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని లిడ్ క్యాప్ కు సంబంధించిన భూములను పరిరక్షించాలని కోరుతూ ఈ నెల 13 గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తాడేపల్లి లిడ్ క్యాప్ కార్యాలయానికి రావాలని చర్మ కళాకారులు మరియు డప్పు కళాకారులు తప్పక వచ్చి చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిలక భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ కంచర్ల అచ్యుతరావు. అచ్చంపేట మండల అధ్యక్షులు తుడు ఇమ్మానుయేలు. పెదకూరపాడు మండల అధ్యక్షులు మందరపు నాగయ్య. ఇంటూరి పిచ్చయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రవీణ్ సిసి రోడ్డుకు శంకుస్థాపన





**ఎక్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** బెల్లంకొడ మండలం రామాంజనేయపురంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ 1.25 కోట్ల రూపాయల ఎన్ఆర్ ఈ జీ ఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు.సిసి రోడ్డు నిర్మాణంతో హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి , పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే ప్రవీణ్ భాష్యం హనుమంతరావుకు బర్తడే శుభాకాంక్షలు తెలిపారు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** భాష్యం విద్యాసంస్థల వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు జన్మదినం సందర్భంగా వారిని కలిసి ప్రత్యేక బర్త్డే శుభాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, నరుకులపాడు సొసైటీ చైర్పర్సన్ భాష్యం జగదీష్, మీడియా ఇంచార్జ్ వంశీ తదితరులు పాల్గొన్నారు


## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బాపట్ల ఎమ్మెల్యే కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్నారు





: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : మంగళగిరిలోని కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాడు శ్రీధర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందజేశారు





: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : గుంటూరులోని విజయం ఫంక్షన్ హాల్ నందు జరిగిన దొండపాటి యువరాణి కుమారుడు మరియు పేవాళ్ళ శేషగిరిరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కూడా ఉన్నారు

## కమ్మ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక సమారాధనలో కొమ్మలపాటి





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : కార్తీక మాసం సందర్భంగా నరసరావుపేట పట్టణ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం లోని కమ్మ హాస్టల్ నందు ఏర్పాటు చేసిన కమ్మ సంఘ కార్తీక వన సమారాధన (వన భోజనాలు) మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్

## కొమ్మలపాటి శ్రీధర్ ని కలిసిన పెదకూరపాడు మాలపల్లి బ్యాండ్ టీం






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : నరసరావుపేటలో జరుగుతున్న కార్తీక సమారాధన వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మాలపాటి శ్రీధర్ను పెదకూరపాడు మాలపల్లి బ్రాండ్ టీం ఆత్మీయంగా కలిశారు ఈ సందర్భంగా కొమ్మలపాటి శ్రీధర్ కూడా పెదకూరపాడు గ్రామానికి చెందినవాడు కావడంతో బ్యాండ్కు హాజరైన వారిని చూసి సంతోషం వ్యక్తం చేసి ఆత్మీయంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో గుడిపూడి శివరామకృష్ణ, గుడిపూడి బ్రహ్మానాయుడు, గుడిపూడి నాగేష్, గోగులపాటి కోటయ్య, టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే భాను ప్రకాష్ దృష్టి పెట్టాలి... మాజీ మంత్రి రోజా

నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ ప్రజల సమస్యలను పక్కన పెట్టి ఇతర విషయాలపై దృష్టిపెడుతున్నారని మాజీ మంత్రి రోజా ఆదివారం విమర్శించారు. ప్రజల సంక్షేమం కంటే ఇసుక, మట్టి, రోడ్డు కాంట్రాక్టర్ల వద్ద నుంచి వసూళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇంటికే రేషన్ అందించగా, ఇప్పుడు ఆ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేయాల్సిన నాయకుడు, దోపిడీపై శ్రద్ధ పెడితే అభివృద్ధి ఎలా జరుగుతుందని ఆమె ప్రశ్నించారు.

## కొమ్మాలపాడు శ్రీధర్ వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : కార్తీకమాసం సందర్భంగా నరసరావుపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం లోని ఎస్ఎస్ఎన్ కాలేజి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన (వన భోజనాలు) మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్

## త్వరలో కొమ్మాలపాటికి ఎమ్మెల్సీ ప్రకటిస్తాం చంద్రబాబు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా : గుంటూరు జిల్లా పెదకాకాని గ్రామంలో శంకర్ కంటి ఆసుపత్రి నూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం ప్రకారం కొమ్మాలపాటికి ఎమ్మెల్సీ త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జీవి ఆంజనేయులు, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ను సత్కరించిన గుంజ గంగారావు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుంజా గంగారావు ఆదివారం పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు . మండలంలోని నందిరాజుపాలెం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేనూ మర్యాద పూర్వకంగా కలిశారూ . తెలుగుదేశం పార్టీని మండలంలో బలోపేతం చేస్తున్నట్లు గంగారావు ఎమ్మెల్యేకి తెలిపారు సందర్భంగా ఎమ్మెల్యే గంగారావును అభినందించారు

## ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు





: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : తాడికొండ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం చైర్మన్ నీలాల ధనలక్ష్మి మరియు కృష్ణారావు, వైస్ చైర్మన్ చిలుకూరి వెంకట రెడ్డి మరియు ఇతర డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్తీక వన సమారాధనలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు





సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణం పిడుగురాళ్ల రోడ్ వాసవి గార్డెన్స్ నందు బులియన్ మర్చంట్ అసోసియేషన్ సత్తనపల్లి వారి ఆధ్వర్యంలో. కార్తీక వన సమారాధన కార్యక్రమంలో.పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నారాయణరావుకు సీపీ బ్రౌన్ స్మారక అవార్డు

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 9 తెలుగు ఇంగ్లీష్ నిఘంటువు రూపకర్త, తెలుగు భాషాభ్యుదయానికి ఎనలేని సేవలందించిన సీపీ బ్రౌన్ జయంతిని రాకా, గోదావరి కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ వద్ద డాక్టర్ కంటే వీరన్నచౌదరి హాస్పిటల్ ఆవరణలోని ఎస్వీ బాలు స్మారక సాంస్కృతిక మందిరంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా క్టర్ టీవీ నారాయణరావు మాట్లాడుతూ ఆంగ్లేయులైనా సీపీ బ్రౌన్ తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. స్థా నిక గౌతమీ గ్రంథాలయంలో నేటి తరానికి పనికివచ్చే ఎన్నో వేల పురాతన తెలుగు పుస్తకాల డిజిటలైజేషన్ చేస్తూ, అంత్యప్రాస నిఘంటువును రూపుదిద్ది, వెలికితెచ్చిన అరిపిరాల నారాయణరావుకు బ్రౌన్ పురస్కారానికి ఎంపిక చేయడం ఎంతో సముచితమని అన్నారు.

## జూనియర్ కోడెలా కమ్మ సంఘ కార్తీక సమారాధనలో పాల్గొన్నారు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : కార్తీక మాసం సందర్భంగా **నరసరావుపేట** పట్టణ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం లోని కమ్మ హాస్టల్ నందు ఏర్పాటు చేసిన కమ్మ సంఘ కార్తీక వన సమారాధన (వన భోజనాలు) మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సొసైటీ చైర్ పర్సన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ : బెల్లంకొండ మండలం నందిరాజు పాలెం సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నూతన పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రైతులకు ఉత్తమమైన సేవలను అందించేలా నూతనంగా ఎన్నికైన కమిటీ పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే.ఎరువులు సకాలంలో అందేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవసాయాన్ని లాభ సాటిగా చేసేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే.

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోళ్లురులో అభినందన సభలో పాల్గొన్నారు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ : కోళ్లూరు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నూతన కమిటీ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.

ఆలయ ప్రతిష్టను మరింతగా పెంచేలా నూతన కమిటీ పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే.

స్వామి సేవ చేసుకునేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించిన ఎమ్మెల్యే.

కూటమి ప్రభుత్వంలో ఆలయాలను మరింతగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే.

కార్యక్రమంలో గుంటూరు మిర్చి మాజీ చైర్మన్ వెన్నా సాంబశివ రెడ్డి , పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు ,మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పలమనేరు పర్యటనలో అపశ్రుతి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లా పర్యటనలో అపశ్రుతి చోటుచేసుకుంది. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం రోజున పలమనేరు మండలంలోని ముసలిమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. అయితే పవన్ కళ్యాణ్ ముసలిమడుగు పర్యటనలో అనుకోని ఘటన జరిగింది. పవన్ కళ్యాణ్ కారు కిందపడి ఓ మహిళకు గాయాలయ్యాయి. పవన్ కళ్యాణ్ ముసలిమడుగు వస్తున్నారనే సమాచారంతో ఆయనను చూసేందుకు అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. అయితే పవన్ కళ్యాణ్ కాన్వాయి వచ్చిన సమయంలో ఒక్కసారిగా వారి మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలోనే హేమలత అనే మహిళ కిందపడగా.. ఆమె కాలిపై నుంచి పవన్ కళ్యాణ్ కారు వెళ్లింది. ఈ ఘటనలో హేమలతకు గాయాలు కాగా.. పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో హేమలత కారు ఫ్రాక్చర్ అయినట్లు వైద్యులు తెలిపారు.

మరోవైపు పలమనేరు పర్యటనలో ముసలిమడుగులోని కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఈ ఏనుగుల కేంద్రాన్ని 20 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. ఇక కర్ణాటక నుంచి తెచ్చిన నాలుగు కుంకీ ఏనుగులను ఇందులో ఉంచారు. ఇక్కడే వీటికి ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ కుంకీ ఏనుగుల ద్వారా పొలాలు, జనావాసాల్లోకి వచ్చే అడవి ఏనుగులను కట్టడి చేయనున్నారు.

మరోవైపు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కుంకీ ఏనుగుల విన్యాసాలను తిలకించారు. ఏనుగులకు ఆహారం తినిపించారు. ఏనుగుల శిక్షణ, సంరక్షణ వంటి అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఇక ముసలిమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రంలో కర్ణాటక నుంచి తెచ్చిన నాలుగు కుంకీ ఏనుగులతోపాటు.. ఇదే శిక్షణ కేంద్రంలో ఉన్న మూడు కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా కుంకీ ఏనుగులో ఏర్పాటుచేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్‌కు కుంకీ ఏనుగులు సెల్యూట్ చేయడం ఆకట్టుకుంది. అలాగే అడవిలోని కలపను ఏనుగుల సహాయంతో ఎలా బయటకు తీసుకువస్తారు.. మదపుటేనుగులను కుంకీ ఏనుగుల సాయంతో ఎలా నియంత్రిస్తారనే దానిపై కుంకీ ఏనుగులతో చేయించిన ప్రదర్శన ఆకట్టుకుంది. మదపుటేనుగులు అదుపు తప్పినప్పుడు వాటికి ప్రత్యేకంగా మత్తు ఇచ్చి.. కోపాన్ని ఎలా అణిచి వేస్తారనేది మావటీలు పవన్ కళ్యాణ్‌కు చూపించారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో ముసలమడుగులో ఏర్పాటు చేసిన నూతన ఏనుగుల క్యాంపును పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అందుకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఏనుగుల క్యాంపులో ఏర్పాటు చేయనున్న గజారామం నగర వనానికి పునాదిరాయి వేశారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.